**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 26 జనవరి, 2022.**

## ఉద్యోగులపై నిర్బంధ చర్యలకు పాల్పడవద్దు

## : రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ(యం) విజ్ఞప్తి.

పిఆర్‌సిపై రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి ఫిబ్రవరి 7 నుండి జరగనున్న సమ్మెను నివారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది.

ఈ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం, వైసిపిలు చేస్తున్న ప్రయత్నాలను సిపిఐ(యం) తీవ్రంగా ఖండిస్తున్నది. వారి డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి స్పందించడానికి బదులుగా తప్పుడు సమాచారంతో ప్రచారం చేస్తున్నది. ఉన్నతాధికారుల ద్వారా బెదిరింపులు, ముందస్తు అరెస్టులు, అక్రమ కేసులు బనాయించి ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయాలనుకోవడం వివేకం కాదు. వైసిపి ఎం.ఎల్.ఏ.లు, మంత్రులు నాయకులపై ఒత్తిడి తేవడం, సోషల్ మీడియాలో మహిళా టీచర్లపై ట్రోలింగ్ చేయడం, స్కూళ్ళ దగ్గర దురుద్దేశ్యపూర్వకంగా ధర్నాలు చేయడం వంటి అప్రజాస్వామిక, దౌర్జన్యపూరిత ఒత్తిళ్ళకు పూనుకోవడం గర్హనీయం. ఇలాంటి అప్రజాస్వామిక పద్ధతులకు స్వస్తి చెప్పాలని, వైసిపి కార్యకర్తలను అదుపు చేయాలని కోరుతున్నాము.

వైసిపి కార్యకర్తల ద్వారా ఉద్యమాన్ని దెబ్బ తీయాలని భావిస్తే దాన్ని ఎదుర్కోవడానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మద్ధతుగా మా పార్టీ నిలబడుతుంది. ఇలాంటి పరిస్థితి రాకుండా నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలి. తక్షణం పి.ఆర్.సి. జివోలు ఉపసంహరించుకుని ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి